# సంస్కారానికి-సంకెళ్ళు

(గతసంచిక తరువాయి)

ఆమె కసలు సంగీతాభిరుచే లేదు. మేమెంత శ్రమపడ్డా కల్గించలేక పోయాము. ఆమాటే ఆయనతో అన్నాము. నవ్వి "ఇంటా వంటా లేని అభిరుచి ఎక్కడి నుంచివస్తుందిలెండి. మీకభ్యంతరం లేకపోతే ప్రతిరాత్రి మా ఇంటికి రండి. కొద్దిసేపు మీపాటవినే భాగ్యం మాకు కల్గించండి.!" నవ్వుతూ అన్నారాయన.

ఆరోజు మొదలు ప్రతిరోజువారింటికి వెళ్ళేవాళ్ళము. రాత్రిభోజనానంతరం వెడితే వారుకుటుంబమంతాచేరేవారు. మేంసరదాగా నాలుగయిదు కృతులు పాడి వచ్చేసేవారము. ఆయనబ్రహ్మానంద భరితులయ్యేవారు. ఆయనధర్మమా అంటూ మేమువీధిలో పాప్యులర్ అయ్యాము. వాళ్ళింట్లో ఒకళ్ళమయ్యాము. అలా అయిన మా పరిచయం విడదీయలేని బంధంగా మారింది. దీన్నిగురించి ఇల్లు వదలి ఎక్కడికి వెళ్ళడం మానుకొన్నాము.

అలా అయిన మాపరిచయం విడదీయలేని బంధంగా మారింది.

నారాయణస్వామిగారి వంట్లో బాగాలేదన్న విషయం చాల ఆదుర్దా కల్గించింది.

ఆయన గంభీరమూర్తి మనోఫలకంమీద కదులుతూండగా నారాయణస్వామిగారి భవనం సమీపించాను.

వీధిలోవున్న కాంపౌండుగేటు తర్వాత ఫర్లాంగుదూరంలో అధునాతనంగా కట్టబడినదది మెట్లవరకు కారుపోడానికి వీలుగా సిమెంటు రోడ్డు వేసారు, దానికిరువైపుల క్రోటనుమొక్కలు చక్కగా పెరుగుతున్నాయి. నెమ్మదిగా లోపల ప్రవేశించాను.

ఎవరో నౌకరుకాబోలు బయట కూర్చున్నాడు. "ఎలా ఉందోయ్ నారాయణస్వామిగారికి" అని అడిగాను "చాల సీరియస్‌గా ఉందంట బాబూ!"

బులుసు శ్రీరామచంద్రమూర్తి

గబగబా మెట్లెక్క సాగాను. మాఆవిడ, నారాయణస్వామిగారి బంధుమిత్రులు. కుటుంబ సభ్యులు మంచంచుట్టూ చేరివున్నారు. సరిగ్గా నేను లోపలికి ప్రవేశించిన క్షణంలోనే ఆయనప్రాణాలు అనంతంలో కల్సిపోయాయి.

వారిని ఓదార్చ శక్యంగాక గప్‌చిప్‌గా కొంపజేరాము.

ఎవరో ఆత్మీయుని, దగ్గర బంధువుని కోల్పోయినట్లు బాధపడసాగాను. నారాయణస్వామిగారి భార్య నాకనులముందు కనబడుతూనేవుంది. జీవితాలు క్షణభంగురాలు కదా! రెండుమెతుకులు కతికి మంచంమీద వాలాను. ఒకరోజు జరిగిన సంఘటన అనుకోకుండా గుర్తుకువచ్చింది.

ఆరోజు...

ఆఫీసు నుండి వచ్చేటప్పటికి చాలలేటయింది. నేను చిరాగ్గా ఉండి మాట్లాడకుండా భోజనంచేసి పైనపడుకున్నాను. మా ఆవిడ పనులన్నీ ముగించుకొని పైకి వచ్చింది. నేను అప్పటికే సేద దీరాను. నవ్వుతూ ఆమెను పలుకరించాను. కాని ఆమె చాల సీరియస్‌గావుంది. ఎంత బుజ్జగించినా ప్రయోజనంలేక పోయింది. ఎందుకో అర్థంకాలేదు. ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం లేకపోయింది, కొంతసేపటికి నాకు నిద్రపట్టేసింది

రాత్రి పన్నెండు దాటింది. ప్రక్కకు వత్తికిలబోయిన నేను అలికిడికి లేచాను. మా శ్రీమతి మంచంమీద అటు ఇటు దొర్లుతోంది. ఏమిటి ఆమెనంత ఆరాట పెడుతున్న విషయం అర్థంకాలేదు. ఎంత అడిగినా "మనసుబాగాలేదు !" అని తప్ప మరేం చెప్పలేదు.

నాలుగురోజులవరకు ఆమెపరిస్థితి అదేవిధంగా వుంది.

ఒకరోజు ఆఫీసునుంచి బాగా త్వరగావచ్చాను. మా శ్రీమతి పెత్తనానికి వెళ్ళినట్లుంది. బాబు మాత్రం అక్కడకూర్చుని ఆడుకొంటున్నాడు. వాడిచేతిలో నలిగి చిరిగిపోబోతున్న డైరీని చూసి, తీసికొన్నాను. అది మా శ్రీమతిదే! వాడు తెరచివుంచిన పేజీలలో అక్షరాలు గుండ్రంగా బారులు తీరి ఉన్నాయి. అందులోఏముంది? ఆమె ఏం వ్రాసింది?

కోరిక నాపుకోడం కష్టమే అయింది. అదీకాక మొన్నటి ఆమె ఆరాటానికి కారణంకూడా దొర

(21 వ పుట చూడండి)

(4-వ పేజీ నుండి)

కవచ్చు అది తనవల్లనైతే ఆమెకు నచ్చేవిధంగా నడవవచ్చు! అనుకొని కుర్చీలో కూర్చొని చదువసాగాను.

అగష్టు 14 —

ఈరోజు ఉదయం లేవగానే ఆయనపోటోను తీసికొని మేడెక్కారు. ఆయనతో బాటు నేనూకూర్చున్నాను. నాల్గుకృతులు పాడుకున్నాము అనుకోకుండా నారాయణస్వామిగారితో పరిచయం అయింది. ఆయన మా గానాన్ని మెచ్చుకొన్నప్పుడు గర్వంకల్గింది.

అగష్టు 15 :—

నారాయణస్వామిగారు నిన్న కోరినప్రకారం ఆయన ఇంటికి వెళ్ళాము, వాళ్ళమ్మాయికి సంగీతం నేర్పడం కోసం......

ఆఇంటిని, ఆ ఇంట్లో ఇల్లాలిని పిల్లలని, సిరిసంపదలను చూచాను. అక్కడున్నంతసేపూ బాగానేవుంది ఇంటికి వచ్చింది మొదలు.

అదేమిటోగాని ఎప్పుడూలేంది, స్త్రీ సహజమైన అసూయ, నాకు అంతటి అదృష్టంలేదనే చింతా ప్రారంభమయ్యాయిమనసులో. ఎంత అణచుకొన్నా అవినాలో ప్రారంభమై పెరిగిపోసాగాయి. చదువు సంస్కారంకల నాలోనే అటువంటి బలహీనతకి స్థానం ఇచ్చానంటే ఇక మామూలు స్త్రీలగతి ? ఎంత వద్దనుకొన్నా అదే ఆలోచనలు. నారాయణస్వామి ఆయన భార్య,పిల్లలు సిరిసంపదలు నాకన్నులముందు తిష్ట వేసుకు కూర్చున్నారు. నాక్కూ అటువంటి సంపదవుంటే ... ప్చ్! ఏమిటో ఈయనచేసేది ఆఫీసరు ఉద్యోగమైనా వచ్చేవి నాల్గొందలు నారాయణస్వామిగారి సంపదముందు ఇదెంత ? ఆయన సంపదలో సంపాదనలో ఎన్నోవంతు ?

వందరూపాయల మించి ఈయన ఏనాడూ ఒక్క చీరకొనలేదు ఈయన అదైనా ఎప్పుడో పండుగలకి మాత్రమే...... కాదు.... ఆయనని తను కొననివ్వలేదు. తను చదువుకున్న తనకు సాంఘిక పరిస్థితులు అర్థమవటంచేత. నారాయణస్వామిగారి భార్య, ఇంట్లో కూడ అయిదారువందల చీరలు కడుతోంది. ప్చ్! తనకేముంది?— ఇలా సాగాయి ఆలోచనలు "ఛఛ! ఇదేమిటి తనిలాంటి ఆలోచనకి, బలహీనతలకి లోనవుతోందేమిటి ? ఆయనకొంటానన్నా చీరలు ఎక్కువధర పెట్టనిచ్చేదికాదు తను ఇంతకంటే పెద్దిల్లు తీసికొందామంటే, తనేవద్దంది. ఇప్పుడు తనుకేమిటి లోటు? పిల్లలులేరామంటే పండంటి బాబున్నాడు. వాళ్ళకెంత సంపదవుంటే మాత్రం వారికీ తనకీ కంపేరిజన్ ఏమిటి? నాకున్న ఆనందం వారికెక్కడిది? ఇరవైనాల్గు గంటలు సంపాదనకోసం, బిజినెస్‌లో మునిగి తేలే భర్తనుండి ఆమె ఎటువంటి అనురాగాప్యాయతలు పొందగల్గుతోంది?...చదువుకుని, సంస్కారం అలవర్చుకొన్న తన కిలాంటి బలహీనతలు. ఆలోచనలు. ఈర్ష్యాసూయలు తగవు— ఇలా సాగాయిమరికొంతసేపు ఆలోచనలు స్త్రీ సహజమైన అసూయ నగలు, డబ్బు, చీరలుపై మోజునకు, చదుతోపాటొచ్చిన సంస్కారానికి, మధ్య సంఘర్షణ ప్రారంభమైందిగాలో. ఈ రెంటిమధ్య నల్గిపోతున్న నాకు మనశ్శాంతి లేకుండాపోయింది. ఆయనకి సమాధానంకూడ ఇవ్వలేకపోయానందుకే.


# ప్రకటన

వెంకటగిరి డి॥ ము: కోర్టులో

**S. C. 5/69 E: P. 23/69**

పులి వెంకటసుబ్బారెడ్డి
**D. H. R.**

**Vs.**

బూసి రమణయ్య
**J. D.**

యీదిగువ షెడ్యూలుదాఖలా జె. డి. తాలూకుస్థిరాస్థిని పైకోర్టు వారి యెదుట 12—1—70 తేదీ పగలు 10 గంటలనుంచి వేలం వేయబడును. కావలసిన వారువచ్చి పాట పాడుకొనవచ్చును.

ఇతర వివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులోగాని పైకోర్టు నాజరుగారి వలనగాని తెలుసుకొనవచ్చును,

షెడ్యూలు

వెంకటగిరి తాలూకా వడ్లమోపూరు గ్రామములోని జె. డి. హక్కు అనుభవముగల భూమికి వివరులు.

| పట్టా నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|
| 59 | 152/9 | 0—44 సెంట్లు |
| 59 | 180/4 | 0—27 సెంట్లు |

వాది కిమ్మత్తు రు. 600/—

అమీనాకిమ్మతు రు. 600/—

**B. RAMDAS,**
Advocate for the
D. H. R.

[3–వ పుట నుండి]

యూరపు రాజ్యాలు పూర్తిగా కోలుకొని ఈనాడు సుసంపన్నమై వర్ధిల్లుతున్నాయి. భారతదేశంవంటి పెద్దదేశం అనేక సహజ సంపదలు అపారమైన అంగ బలం కలిగివుండికూడా యింకా ఆర్థిక ఆహారాది సహాయాలకు ప్రాధేయపడవలసిన దుర్గతితో వుందన్నా, యింకాదేశ ప్రజలలో అత్యధికులు దుర్భర దారిద్ర్యంలో మ్రగ్గుతున్నారన్నా అందుకు బాధ్యత వహించవలసినది యింతవరకు అధికారంలోవున్న కాంగ్రెస్సే.

కాంగ్రెసు రెండుగా చీలిన తర్వాతయినా ఈ రెండు వర్గాలలో నొకటైనా తమ పూర్వపు పొరపాటు విధానాలను గ్రహించి భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలకు, ప్రస్తుతావసరాలకు తగిన ఆర్థిక విధానాలను ఆచరించగలరన్న ఆశను అహ్మదాబాద్, బొంబాయి కాంగ్రెసు మహాసభలు వమ్ముచేశాయి.

అందువలన ఈ రెండు మహాసభలు ఒక తిరునాళ్ళుగానే భావించాలి తప్ప ప్రజలను వుత్తేజ పరుపగల మహాసభలుగా వీటిని పరిగణించేందుకు వీల్లేకుండావుంది.

---

నిన్న రాత్రంతా నిద్రలేకపడిలి పోయాను. రాత్రంతా నాలో రేగిన తుఫాను ఆగింది. వానవెలిసిన రాత్రికున్న నిర్మలత నాలో నిండింది. స్త్రీ సహజమైన ఈర్ష్యాసూయలు, చదువువల్ల కలిగిన సంస్కారం— ఈ రెండింటి మధ్య రేగిన సంఘర్షణలో సంస్కారమే నెగ్గింది.

ఇకమీద టిటువంటి ఆలోచనలకి ఆస్కారం ఇవ్వకూడదు. ఆయనకీరోజు చెప్పేస్తాను...వద్దు చెప్పను. ఆయన మనస్సులో బాధపడతారు ..లేదు. ఆయనకి చెబితేనే ఆయనకుమనశ్శాంతి.నాభార్య సంస్కారం ఇంతటిదని మురిసిపోతారు......ఛ! ఆత్మస్తుతి పనికిరాదు."

బరువుగా నిట్టూర్చాను. "ఆనాటి ఆమె మనోవేదనకి కారణం ఇదా!"

"ఆమె చదువుకుంది కాబట్టి సంస్కారం ఏర్పడింది. ఆమెలో అదే లేకపోతే — తనకీ తనవల్లనాకు మనశ్శాంతి పూర్తిగా కరువయ్యేది." అనుకొన్నాను. ఆరోజు సంగతులన్నీ గుర్తుకుతెచ్చి నవ్వుకున్నాను.

ఏమిటండీ అలానవ్వుతున్నారు. నాకూడా చెప్పకూడదూ ?" నవ్వుతూవచ్చింది మా శ్రీమతి.

"ఏంలేదు. అవునుగాని నేనో పెద్ద తప్పుపని చేసాను. చెప్పనా?" నవ్వుతూ అడిగాను.

ఆమెకూడ నవ్వింది. "తప్పా తప్పా చెల్లు! నేనూ ఒకతప్పు చేసాను."

"ఏమిటి ?"

"మీరు చెప్పండి!"

"ఊఁ హుఁ!"

"పోనీ నేనేచెప్తాను." అని అంది ఆమె "ఈ డైరీ చదవండి మీకే తెలుస్తుంది."

చిన్నగానవ్వాను"అదే నేజేసిన పొరపాటు."

"ఏమిటీ ?" ఆశ్చర్యంగా చూచింది.

"నీడైరీ చదివాను"

"ఓస్ ఇంతేనా! ఏమిటో అనుకొన్నాను" ఆమె తేలిగ్గా నవ్వింది" "నన్ను క్షమించరూ ?"

"ఎందుకూ ?", ఆశ్చర్యంగా ముఖంపెట్టాను.

"మీదగ్గర దాచినందుకూ..."

"చాలు ! చాలు ఊరుకో!" గంభీరంగా అన్నానునేను.

"నువ్వు చేసిందానికి, నీలోని సంస్కారానికి నేను జోహార్లు అర్పించాలి ! క్షమించడమేమిటి ?

నిజంగానువ్వుచాల గొప్పవ్యక్తివి సుమా! చదువుకున్నందుకు దాన్ని సార్థకపంచుకొన్నావు. చదువుకోడం కాలక్షేపం కోసంకాదు. డిగ్రీ కోసం అంతకన్నా కాదు. సంస్కారం అలవర్చుకోడానికి, నిత్యజీవితంలో సంస్కారవంతంగా సమస్యలని త్రోసిపుచ్చడానికీను.

కొంతమంది ముఖ్యంగా స్త్రీలు చదువుకొనికూడ, బలహీనతలకి లొంగిసంస్కారానికి సంకెళ్ళువేసి అటుతాము—ఇటు వారి ఆత్మీయులనికూడ బాధపెడతారు. అందరూ నాలాగే వుంటే ఈనాటి గృహసీమలు స్వర్గధామాలే కదా!"

మా శ్రీమతి చిన్నగా నవ్వింది. ఆమె కనుకొలనులలో విల్పిగ కన్నీటిబిందువులు క్రిందకిరాలాయి అవి ఆనంద బాష్పాలని భాష్యం చెప్పుకో నవ్వుకదా!